# పత్రికా ప్రకటన

**తేది:16.05.2017**

ద్రావిడ విశ్వవిద్యాలయ దూర విద్యా కేంద్రం ఆధ్వర్యంలో కోఆర్డినేటర్ల సమావేశం జరిగింది. మంగళవారం వర్సిటీ ఎమెనో భవనంలో వర్సిటీ ఉపాధ్యక్షులు ఆచార్య ఇ.సత్యనారాయణ అధ్యక్షతన సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల నుంచి 77 మంది కోఆర్డినేటర్లు ఈ సమావేశంలో పాల్గొన్నారు. సకాలంలో దూరవిద్యా విద్యార్థులకు స్టడీ మెటీరియల్‌లను అందించాలని, షెడ్యూల్ ప్రకారం విద్యా సంవత్సరం పాటించి సకాలంలో పరీక్షలు జరపాలని, వీలైనంత త్వరగా ఫలితాలను ప్రకటించాలని కోరారు.

పరిపాలనాపరమైన ఇబ్బందులను విశ్వవిద్యాలయ యాజమాన్యం కోఆర్డినేటర్లకు వివరించింది. వారి అభ్యర్థన మేరకు దూరవిద్య విద్యార్థులకు ఏవిధమైన ఇబ్బందులు కల్గకుండా అన్ని చర్యలు తీసుకుంటామని ఉపాధ్యక్షులు హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో కులసచివులు ఆచార్య బి.తిరుపతిరావు, డీన్ అకడమిక్ అఫైర్స్ ఆచార్య ఎస్.పెంచులయ్య, దూరవిద్య డైరెక్టర్ డా.శివకుమార్, పరీక్షల నియంత్రణాధికారి డా.నాగేశ్వరరావు, పరీక్షల విభాగం, దూరవిద్య విభాగ సిబ్బంది పాల్గొన్నారు.




